epaper.republichindustan.in

REPUBLIC HINDUSTAN

RNI REG.NO. TELTEL/2021/83468

రిపబ్లిక్ హిందుస్థాన్

తెలుగు దినపత్రిక

సంపుటి : 5 సంచిక : 352 వేల : 5/-

COMBO OFFER
Two Websites at Just ₹9900/-
• Responsive website
• CMS E-PAPER + MAIN WEBSITE
• AI AUTOMATIC CONTENT WRITER (NEWS + OTHERS CONTENT)
• EARN MONEY WITH GOOGLE ADSENSE
at Just ₹9900/-
8985614333
Powered by: WEB39.IN

మంగళవారం | 17.12.2024 | ఆదిలాబాద్ | నిజామాబాద్ | వరంగల్ | మంచిర్యాల | ఆసిఫాబాద్ | నిర్మల్ | మహబూబాబాద్ హైదరాబాద్ www.republichindustan.in



జిల్లా కేంద్రం లోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల, ప్రభుత్వ డిగ్రీ కళాశాల బాలురు శాంతినగర్ లో ఏర్పాటు చేసిన గ్రూప్ 2 పరీక్షా కేంద్రాన్ని రెండవ రోజు సందర్శించి పరిశీలిస్తున్న జిల్లా పాలనాధికారి రాజర్షి షా.



# 'ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్'

- మూడు రోజుల ఫొటో ప్రదర్శనను ప్రారంభించిన తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ


## 'ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్' అందరినీ ఏకం చేస్తుంది: జిష్ణు దేవ్ వర్మ




**రిపబ్లిక్ హిందుస్థాన్, హైదరాబాద్ :** హైదరాబాద్‌లోని సాలార్ జంగ్ మ్యూజియంలో మూడు రోజుల పాటు నిర్వహించే 'ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్' ఫొటో ప్రదర్శనను తెలంగాణ గవర్నర్ శ్రీ జిష్ణుదేవ్ వర్మ ఈ రోజు ప్రారంభించారు. ఇంటిగ్రేటెడ్ కమ్యూనికేషన్ అండ్ అవుట్‌రీచ్ ప్రోగ్రాం (ఐసీఓపీ)లో భాగంగా సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్, హైదరాబాద్ ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది.

ఈ సందర్భంగా సభనుద్దేశించి గవర్నర్ శ్రీ జిష్ణుదేవ్ వర్మ ప్రసంగిస్తూ సర్దార్ వల్లభాయ్ పటేల్ గౌరవార్థం... రెండేసి రాష్ట్రాలను ఒక దగ్గరకు తీసుకురావడం ద్వారా వాటి మధ్య సంస్కృతిక సంగమం ఉండాలన్న ఆలోచనకు తొలిసారిగా ప్రధానమంత్రి రూపకల్పన చేశారని అన్నారు. అన్ని సంస్థానాలను ఏకం చేయడంలోనూ, జాతీయ ఐక్యతను పెంపొందించడంలోనూ సర్దార్ పటేల్ కీలకపాత్ర పోషించారని అన్నారు. రాష్ట్రాలను అనుసంధానించాలనే ఆలోచన గొప్పదిగా అభివర్ణించిన ఆయన, ఈ ప్రదర్శనకు హాజరైన వారికి భారతీయ సంస్కృతికి సంబంధించిన అనేక విషయాలను తెలుసుకునే అవకాశం లభిస్తుందని అన్నారు.

4...లో



ప్రభుత్వంపై ప్రవిలేజ్ మోషన్ ఇచ్చిన విపక్షం అటు మండలిలోనూ సేమ్ సీన్ ఆర్బీఐ నివేదికను చూపిస్తున్న బీఆర్ఎస్ బీఆర్ఎస్ ప్రభుత్వానికి చెడ్డపేరు

**హైదరాబాద్ :** తెలంగాణ అసెంబ్లీ శీతాకాల సమావేశాలు డిసెంబర్ 9న ప్రారం భమయ్యాయి. ఆ రోజు తెలంగాణ తల్లి విగ్రహానికి సంబంధించిన ప్రకటన చేసిన తర్వాత సమావేశాలు వాయిదా పడ్డాయి. ఇన్ని రోజుల వాయిదా తర్వాత ఇవాళ

## కొత్త దళపతి.. సంక్రాంతికే!

- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి నియామకం అప్పుడే.. రాష్ట్ర నేతల్లో ఉత్కంఠ ..
- మరోసారి నేతల నుంచి అభిప్రాయ సేకరణ పూర్తి
- బీసీ నేత, ఎంపీగా ఉన్న వ్యక్తి కేఅవకాశం!



రాష్ట్ర బీజేపీకి కొత్త అధ్యక్షుడు ఎవరన్న దానిపై పార్టీ వర్గాల్లో నెలకొన్న ఉత్కంఠకు త్వరలోనే తెరపడనుంది. పార్టీ జాతీయ నాయకత్వం.. సంక్రాంతి కల్లా రాష్ట్రానికి అధ్యక్షుడిని నియమించనున్నట్లు తెలుస్తోంది. అయితే

2 లో

## పురిటి నొప్పులతోనే గ్రూప్ 2



## ఎగ్జామ్ రాసిన మహిళా అభ్యర్థి!

నాగర్ కర్నూల్, డిసెంబర్ 16 : నాగర్‌కర్నూల్ జిల్లాలో ఆసక్తికర ఘటన చోటు చేసుకుంది. బల్మూరు మండలం బాణాల గ్రామానికి చెందిన రేవతి అనే యువతి నాగర్ కర్నూల్ పట్టణంలోని జడ్పీహెచ్ పాఠశాలలో గ్రూప్-2 పరీక్ష రాసేందుకు వెళ్లారు.

పరీక్ష రాస్తుండగా ఆమెకు ఒక్కసారిగా పురుటి నొప్పులు వచ్చాయి. అప్రమత్తమైన పరీక్ష నిర్వహణ సిబ్బంది ఆమెను ఆసుపత్రికి తీసుకెళ్లేందుకు సిద్ధమయ్యారు. అందుకు ఆమె అంగీకరించలేదు పరీక్ష రాసిన తర్వాతే ఆసుపత్రికి వెళ్తా నని, మొండిగా చెప్పేసింది, ఆమెకు కాన్పు డేటు ఈరోజే కావడంతో ఎగ్జామ్ సెంటర్ లో అందరూ కాస్త ఆందోళనకు గురయ్యారు.. దీంతో ఆమెకు ఎప్పుడు తీవ్రనొప్పులు వచ్చినా.. ఆస్పత్రికి తీసుకెళ్లేందుకు అధికారులు అంబులెన్స్ తో సహా అన్నీ సిద్ధంగా ఉంచారు.

## అసెంబ్లీలో సర్పంచుల పెండింగ్ బిల్లులపై వాడి వేడి చర్చ?



హైదరాబాద్ :డిసెంబర్ 26 తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు వాడీవేడిగా కొనసాగుతున్నాయి. ప్రశ్నోత్తరాల సమయంలో సభలో అధికార,విపక్ష సభ్యుల మధ్య మాటల యుద్ధం తారాస్థాయికి చేరింది... ముందుగా పర్శ్నోతత్రాల కారయ్కర్మం ప్రారంభం కాగానే బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు సర్పంచ్ ల బిల్లుల చెల్లింపుపై పర్శ్నిం చారు. దీనిపై మంత్రి సీతక్క ఘాటుగానే సమాధానం ఇచ్చారు..

కేంద్ర నిధులను రాష్ట్ర ప్రభుత్వం పక్కదోవ పట్టిస్తోందని హరీశ్ రావు విమర్శించారు. సర్పంచ్ లకు బిల్లులు ఇవ్వకుండా ప్రభుత్వం ఇబ్బంది పెడుతోందని మండిపడ్డారు. బిల్లులు రాక సర్పంచ్ లు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. బంగారాన్ని తాకట్టు పెట్టి సర్పంచ్ లు పనులు చేశారని చెప్పారు. తెచ్చిన అప్పులకు వడ్డీ కట్టలేని దీన స్థితిలో సర్పంచ్ లు ఉన్నారని అన్నారు. గ్రామాల్లో అభివృద్ధి పనుల కోసం 15వ ఆర్థిక సంఘం నుంచి వచ్చిన నిధులను రాష్ట్ర ప్రభుత్వం దుర్వినియోగం చేస్తోందని మండిపడ్డారు.

ఏకంగా ఒక్క నెలలోనే బడా కాంట్రాక్టర్ లకు 1200 కోట్లు చెల్లించారని హరీశ్ సభ దృష్టికి తెచ్చారు.. ఇపహ్టికే 691

2 లో

## పోలవరం ప్రాజెక్టును సందర్శించిన ఏపీ సీఎం



**ఏలూరు జిల్లా, డిసెంబర్ 26 ;**

ఏపీ సీఎం చంద్రబాబు నేడు పోలవరం ప్రాజెక్టును సందర్శించారు. ఏరియల్ వ్యూ ద్వారా పోలవరం ప్రాజెక్టు పరిశీలించారు. హిల్ వ్యూ పాయింట్ నుంచి కూడా పోలవరం డ్యామ్ ను పరిశీలించారు. గ్యాప్-1, గ్యాప్-2 పనులతో పాటు డయాఫ్రం వాల్ నిర్మాణ పనులను కూడా చంద్రబాబు పరిశీలించారు. తన పర్యటన సందర్భంగా ప్రాజెక్టు వద్ద ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్ ను తిలకించారు.

ఇక, పనులు జరుగుతున్న తీరుపై

2లో

## సంక్రాంతి పండుగ నుంచి కొత్త రేషన్ కార్డులు

- మంత్రి ఉత్తమ్ కీలక ప్రకటన
- రాష్ట్రంలో అమలయ్యే చాలా ప్రభుత్వ స్కీమ్లకు రేషన్ కార్డు లింక్ ఉంది
- అర్హులైన వారికి రేషన్ కార్డులు ఇస్తాం
- త్వరలో ఈ ప్రక్రియ షురూ అవుతుంది



హైదరాబాద్
కొత్త రేషన్ కార్డుల కోసం తెలంగాణలో లక్షలాది మంది ప్రజలు ఆశగా ఎదురు చూస్తున్నారు. చాలా ఏళ్లుగా స్టేట్లో రేషన్ కార్డులు మంజూరు చేయలేదు. దీంతో కుటుంబాలు వేరు పడిన వారితో పాటు కొత్తగా మ్యారేజ్ చేసుకున్న వారు రేషన్ కార్డుల కోసం వెయిట్ చేస్తున్నారు. ఎప్పుడెప్పుడు కార్డులు జారీ

మొదటి పేజీ తరువాయి భాగం

## కెనడా ఆర్థిక మంత్రి రాజీనామా

రిపబ్లిక్ హిందుస్థాన్ , ఇంటర్నేషనల్ డెస్క్ :

కెనడా ఉప ప్రధాని, ఆర్థిక మంత్రి క్రిస్టియా ఫ్రీలాండ్ తన పదవులకు రాజీనామా చేశారు. దేశంలో భవిష్యత్తు ఆర్థిక విధానాలపై ప్రధాని జస్టిన్ ట్రూడోతో ప్రాథమిక విభేదాలు కారణంగా రాజీనామా చేసినట్లు ప్రకటించారు. ఈ మేరకు రాజీనామా లేఖను ప్రధానికి పంపించడంతో పాటు సోషల్ మీడియాలో షేర్ చేశారు. అందులో కొన్ని వారాలుగా ప్రధానితో తనకు విభేదాలు ఉన్నట్లు పేర్కొన్నారు.



## పోలవరం ప్రాజెక్టును సందర్శించిన ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు

మొదటి పేజీ తరువాయి భాగం

అధికారులను అడిగి వివరాలు తెలుసు కున్నారు. అధికారులు, పోలవరం ప్రాజెక్టు ఇంజినీర్లతో చంద్రబాబు సమీక్ష నిర్వహించారు.
పోలవరం ప్రాజెక్టు రాష్ట్ర ప్రభుత్వానికి ఎంతటి ప్రాధా న్యతా అంశమో వారికి వివరించారు. పోలవరం ప్రాజెక్టు భవిష్యత్ నిర్మాణాల షెడ్యూల్ ను చంద్రబాబు విడుదల చేయనున్నారు. కాగా, పోలవరం పర్యటన లో చంద్రబాబు వెంట రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు కూడా ఉన్నారు.

మొదటి పేజీ తరువాయి భాగం

## కొత్త దళపతి.. సంక్రాంతికే!

అంతర్గత చర్చల్లో రోజుకో సీనియర్ నేత పేరు తెరపైకి వస్తున్నా.. ఎంపీగా ఉన్న బీసీ నేతకు ఎక్కువ అవకాశాలున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఒకవేళ సమీకరణాలు మారితే మాత్రం అనూహ్యంగా కొత్త నేతకూ అవకాశం దక్కవచ్చని పార్టీ వర్గాలు అంటున్నాయి. కానీ, తెలంగాణలో ఈసారి ఎలాగైనా అధికారంలోకి రావాలన్న పట్టుదలతో ఉన్న బీజేపీ జాతీయ నాయకత్వం మదిలో ఏముందో రాష్ట్రంలోని కీలక నేతలకు సైతం అంతు చిక్కడంలేదు. అధికార పీఠమే అంతిమ లక్ష్యమని, ఇందుకోసం అనుసరించే వ్యూహంలో వేసే ఎత్తుగడలు మాత్రం అనూహ్యంగా ఉండబోతున్నాయని బీజేపీ ముఖ్యనేత ఒకరు తెలిపారు. "పార్టీలో కొంతమంది సీనియర్ నేతల మధ్య అంతర్గత విభేదాలున్న మాట వాస్తవం. రాష్ట్ర పార్టీ వ్యవహారాలు నాలుగు స్తంభాలాటగా మారాయన్న విషయం అధినాయకత్వం దృష్టికి కూడా వెళ్లిం ది. మేం అధికారంలోకి రావాలంటే ముందు పార్టీలో సమన్వయం అవసరం. పార్టీ కొత్త అధ్యక్షుడికి ఈ సమర్థత కీలకం. ఇదే అంశాన్ని మా అధినాయకత్వానికి నివేదించాం" అని కీలక నేత ఒకరు వెల్లడించారు. ఈ నేపథ్యంలో అన్ని సవాళ్లను ఎదుర్కొని పార్టీని అధికారంలోకి తీసుకురాగలిగే నేతకే పట్టం కట్టబోతోందని చెప్పారు. కాగా, పోరాట పటిమ, సమన్వయం చేసుకునే సమర్థతతోపాటు వయసును కూడా ప్రామాణికంగా తీసుకునే అవకాశం ఎక్కువగా ఉందని మరో ముఖ్యనేత పేర్కొన్నారు. ఇందుకోసం ఇప్పటికే ఎమ్మెల్యేలు, ఎంపీలతోపాటు పలువురు సీనియర్ నేతల నుంచి అభిప్రాయాలు తీసుకున్న పార్టీ అధిష్ఠానం.. తాజాగా మరోసారి కొంతమంది ముఖ్యుల నుంచి అభిప్రాయాలు తీసుకుందని పార్టీవర్గాలు వెల్లడించాయి.

ఓసీ నేతకూ చాన్స్!

బీసీ సీనియర్ నేతలకు కీలక పదవులు కట్టబెడుతున్న జాతీయ నాయకత్వం.. రాష్ట్ర అధ్యక్ష పదవిని ఓసీలకు కట్టబెట్టే అవకాశం లేకపోలేదన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. కానీ, బీజేపీ కొత్త అధ్యక్షుడు ఎంపీ.. బీసీ..అనే సంకేతాలు అధినాయకత్వం నుంచి వచ్చినట్లు ప్రచారం జరుగుతోంది. ఇదే వాస్తవమైతే.. ఈ కోటాలో ఎంపీలు ఈటల రాజేందర్, ధర్మపురి అర్వింద్ పేర్లు ప్రధానంగా చర్చకు రానున్నాయి. కాగా, తాను కూడా రేసులో ఉన్నట్లు అర్వింద్ రెండు రోజుల కిందట పరోక్షంగా సంకేతాలిచ్చారు. ఒకవేళ ఓసీలకు పట్టం గట్టాల్సివస్తే.. పార్టీ జాతీయ ఉపాధ్యక్షురాలు, మహబూబ్నగర్ ఎంపీ డీకే అరుణ, లేదా మెదక్ ఎంపీ రఘునందన్రావు పేర్లు తెరపైకి రావచ్చని తెలుస్తోంది. మాజీ ఎమ్మెల్సీ ఎన్.రాంచందర్రావుకు సారథ్య బాధ్యతలు కట్టబెట్టే అవకాశాలూ లేకపోలేదని పార్టీవర్గాలు పేర్కొంటున్నాయి. అయితే, అధ్యక్ష నియామకం జాప్యమయ్యే అవకాశ ముందని, సంస్థాగత ఎన్నికల ప్రక్రియ ఆలస్యమవుతుండడమే ఇందుకు కారణమని చెబుతున్నాయి. నిర్దేశించిన షెడ్యూల్ ప్రకా రం.. పోలింగ్ బూత్ నుంచి మండల, జిల్లా కమిటీల ఎన్నికలు ఈ నెల 25లోగా పూర్తికావాల్సి ఉంది. కానీ, సభ్యత్వ నమోదు ప్రక్రియే ఇంకా కొలిక్కి రాకపోవడంతో బూత్ కమిటీల ఎన్నికల్లో జాప్యం జరుగుతోంది. అవి పూర్తయితేనే మం డల, జిల్లా కమిటీల ఎన్నికలు జరుగుతాయి.. రాష్ట్రవ్యాప్తంగా 50శాతం జిల్లాల కమిటీలు ఏర్పాటయితేనే రాష్ట్ర అధ్యక్షుడి ఎన్నిక ఉంటుంది. అంటే, వచ్చేనెల రెండోవారంలోగా ఇది పూర్తికావొచ్చునని పార్టీ సీనియర్ నేత ఒకరు వివరించారు..

## కేటీఆర్‌పై కేసు పెట్టేందుకు గవర్నర్ గ్రీన్ సిగ్నల్..



తెలంగాణ రాజకీయాల్లో మరో సంచలన పరిణామం చోటు చేసుకుంది. మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అరెస్ట్‌కు రంగం సిద్ధమైంది. ఇప్పటి వరకు గవర్నర్ వద్ద పెండింగ్‌లో ఉన్న ఈ వ్యవహారం.. ఇప్పుడు ఆయన సమ్మతి తెలుపడంతో కీలక పరిణామాలు జరిగే అవకాశం కనిపిస్తోంది. అవును, ఫార్ములా ఈ-కార్ రేసులో బిగ్ అప్‌డేట్ వచ్చింది. ఈ రేస్‌లో భారీ అవినీతికి పాల్పడినట్లు ప్రభుత్వం నిర్ధారణకు వచ్చింది. ఈ క్రమంలోనే.. మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు నోటీసులు ఇచ్చేందుకు అనుమతి కోరుతూ గవర్నర్‌కు ఫైల్ పంపింది ప్రభుత్వం. తాజాగా ఆ ఫైల్‌ను గవర్నర్ ఆమోదించినట్లు విశ్వసనీయ వర్గాల నుంచి సమాచారం అందుతోంది. ఆ ఫైల్‌ను గవర్నర్ కార్యాలయం.. రాష్ట్ర ప్రభుత్వానికి పంపించిందట.

ఈ-కార్ రేస్‌లో నాటి ప్రభుత్వం ఉల్లంఘనలకు పాల్పడినట్లు ఆరోపణలు వచ్చాయి. ఒప్పందానికి ముందే నిధులు చెల్లింపులు జరిపినట్లు ప్రభుత్వం గుర్తించింది. HMDA, RBI అనుమతి లేకుండానే రూ. 46 కోట్లు బదిలీ చేశారు. ఈ వ్యవహారంలో ఐఏఎస్ అరవింద్ కుమార్, అప్పటి చీఫ్ ఇంజనీర్, మాజీమంత్రి కేటీఆర్‌పై కేసునమోదు చెయ్యడానికి ప్రభుత్వానికి ఏసీబీ లేఖ రాసింది. ఇద్దరు అధికారులపై విచారణ జరిపేందుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. ఎమ్మెల్యేగా ఉన్న కేటీఆర్‌పై కేసు నమోదు చేసేందుకు అనుమతి కోరుతూ గవర్నర్‌కు రాష్ట్ర ప్రభుత్వం లేఖ రాసింది. దీనిని పరిశీలించిన గవర్నర్.. న్యాయ సలహా అనంతరం అనుమతి ఇచ్చినట్లు తెలుస్తోంది. గవర్నర్ ఆమోదంతో ఫార్ములా ఈ-కార్ రేసు కేసు కొత్త మలుపు తిరగనుంది

## వాడీవేడిగా అసెంబ్లీ సమావేశాలు


మొదటి పేజీ తరువాయి భాగం

పునఃప్రారంభమయ్యాయి. ప్రారం భమైన క్షణం నుంచే సభ హాట్ హాట్ మారిపోయింది. అధికార విపక్షాల మధ్య తీవ్ర వాదోపవాదాలు జరుగుతున్నాయి. ఇటు అసెంబ్లీ, అటు మండలిలో పోటాపోటీగా ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటున్నారు. రాష్ట్రంలోని అప్పులు ఆదాయాలపై ప్రభుత్వం

తప్పుడు సమాచారం ప్రజలకు చేర వేస్తోందని ఆరోపించిన బీఆర్ఎస్ ప్రివిలేజ్ నోటీస్ ఇచ్చింది. ప్రభుత్వానికి వ్యతిరేకంగా శాసనసభలో ప్రివిలేజ్ మోషన్ పెట్టేందుకు స్పీకర్ గడ్డం ప్రసాద్ అనుమతి కోరారు బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు. తెలంగాణ శాసనసభ నియమావళిలోని 168 (1) నిబంధన ప్రకారం నోటీసు ఇస్తున్నట్టు పేర్కొన్నారు. తెలంగాణలో అప్పులపైన సభను, ప్రజలను తప్పుదోవ పట్టించిన ప్రభుత్వంపైన ప్రివిలేజ్ మోషన్ కు అనుమతి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అర్బిఅరిఐ నివేధికలో తెలంగాణ అప్పులు కేవలం 3.89 లక్షల కోట్లు అని చెప్పిన ప్రభుత్వం మాత్రం
7 లక్షల కోట్లు అంటోందని ఆరోపించారు. ఇది ప్రజలను, సభను మోసం చేయడమేనంటూ బీఆర్ఎస్ ఆరోపిస్తోంది. అప్పులపై ఆర్థికమంత్రి ప్రసంగం పూర్తిగా అవాస్తవం అని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తేల్చిందన్నారు. ఆర్బీఐ విడుదల చేసిన హ్యాండ్ బుక్ ఆఫ్ స్టాటిస్టిక్స్ ఆన్ ఇండియన్ స్టేట్స్ పేరుతో రిలీజ్ చేసిన నివేదికలో ఇదిస్పష్టంగా ఉందన్నారు.

### బీఆర్ఎస్ ప్రభుత్వానికి చెడ్డపేరు

2014-15లో తెలంగాణ మొత్తం రుణాలు రూ.72 వేల 658 కోట్లు ఉండగా, 2024 మార్చి నాటికి ఈ రుణాల రూ. 3,89, 673 కోట్లకు చేరినట్టు ఆర్బీఐ పేర్కొందన్నారు. దీనిపై ఆర్థిక మంత్రి ఉద్దేశపూర్వకంగా తప్పుడు సమాచారం ఇచ్చారని మండిపడింది. దీని వల్ల బీఆర్ఎస్ ప్రభుత్వ ప్రతిష్టకు భంగం కలిగించిందని నోటులో పేర్కొన్నారు. అందుకే తెలంగాణ శాసనసభ నియమావళిలోని 168 (1) నిబంధన ప్రకారం బీఆర్ఎస్ఎల్పీ తరపున ఆర్థిక మంత్రిపై సభాహక్కుల ఉల్లంఘన నోటీసు ఇస్తున్నామన్నారు. అసెంబ్లీ ప్రారంభమైన కాసేపటికే ప్రశ్నోత్తరాల సమయంలో సర్పంచ్ల పెండింగ్ బిల్లులపై సభ దద్దరిల్లింది. పెండింగ్ బిల్లులు ఎప్పుడు ఇస్తారని ప్రభుత్వాన్ని మాజీ మంత్రి హరీష్ రావు నిలదీశారు. 690 కోట్లు బిల్లులు పెండింగ్లో ఉన్నాయని మంత్రి సీతక్క చెప్పడంపై మండిపడ్డారు. కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లిస్తున్నా ప్రభుత్వం సర్పంచులకు బిల్లులు ఎందుకు చెల్లించడం లేదని ప్రశ్నించారు. ఏడాది కాలం నుంచి రూ.690 కోట్లు ఇవ్వకుండా సర్పంచులు, ఎంపీటీసీలను తిప్పించుకుంటున్నారని హరీష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గవర్నర్, మంత్రులను, ఎందర్ని కలిసి మొర పెట్టుకున్నా పట్టించుకున్న వాళ్లే లేరని గట్టిగా నిలదీస్తే అరెస్టులు చేస్తున్నారని అన్నారు. పల్లెలను కెసిఆర్ అద్భుతంగా తీర్చిదిద్దారని.. గొప్ప కార్యక్రమాలు అమలు చేశారని అన్నారు. పల్లె ప్రగతికి నెల 275 కోట్లు, పట్టణ ప్రగతికి 150 కోట్లు ఇచ్చామన్నారు.



బీఆర్ఎస్ హయాంలో పల్లె ప్రగతి: హరీష్ కేంద్ర ప్రభుత్వ చెబుతున్న లెక్కలు, దేశవ్యాప్తంగా ఉత్తమ గ్రామపంచాయతీలు ప్రకటిస్తే 20కిగాను 19 తెలంగాణ గ్రామాలకు వచ్చాయని గుర్తు చేశారు హరీష్, తెలంగాణ పల్లెలు దేశానికి ఆదర్శంగా నిలిపిన ఘనత కెసిఆర్, బి ఆర్ ఎస్ దేనన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఏడాది కాలంలో ఒక్క రూపాయి కూడా గ్రామ పంచాయతీలకు ఇవ్వలేదన్నారు హరీష్, చాఈఅ నిధులు విడుదల కావడం లేదు, 15 ఫైనాన్స్ కమిషన్ బిల్లులు డైవర్ట్ చేశారని ఆరోపించారు. జిపి ఫండ్ కూడా ఖర్చు పెట్టుకోకుండా చేశారని ధ్వజమెత్తారు. బిల్లులు చెల్లించకుండా సర్పంచులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితికి తీసుకొచ్చారని మండిపడ్డారు హరీష్, అప్పులు చేసి, బంగారం కుదువ పెట్టి గ్రామ పంచాయతీ పనులు చేశారని వాటిని కూడా ఇవ్వలేదన్నారు. నవంబర్ నెలలోనే బడా కాంట్రాక్టర్లకు 1200 కోట్లు విడుదల చేశారని తెలిపారు. చిన్న పనులు చేసిన సర్పంచులు ఎంపీటీసీలు జడ్పిటిసిలకు బిల్లులు విడుదల చేయకుండా పగ బట్టారన్నారు. కక్ష సాధింపు చర్యలు చేపడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

రోగాల మయంగా పల్లెల్లు: హరీష్ రావు గ్రామ పంచాయతీలకు నిధులు విడుదల చేయక పోవడం వల్ల రోగాలు పెరిగాయన్న హరీష్... తెలంగాణ వెళ్తే జాగ్రత్త అంటూ అమెరికా హెచ్చరించిందని గుర్తు చేశారు. ఇది దేశానికి, తెలంగాణకు అవమానకరమన్నారు. సర్పంచులు, ఎంపీటీసీ, జెడ్పీటీసీల పదవీ కాలం పూర్తి 9 నెలలు అయినా జీతాలు పెండింగ్లో ఉన్నాయన్నారు. చేసిన పనులకు బిల్లులు ఇవ్వరు, జీతాలు ఇవ్వడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా బిల్లులు ఎప్పుడు చెల్లిస్తారో స్పష్టమైన తేదీ చెప్పాలని డిమాండ్ చేశారు.

### హరీష్ కామెంట్స్‌పై శ్రీధర్ బాబు ఫైర్

పల్లె ప్రగతి పేరుతో 270 కోట్లు విడుదల చేశామని హరీష్ చెప్పడం వచ్చి అబద్ధమన్నారు మంత్రి శ్రీధర్ బాబు, అసలు ఇంతలా బకాయిలు పెరిగిపోవడానికి గత సర్కారు నిర్వాకమే కారణమని అన్నారు. 270 కోట్లు విడుదల చేసినట్టు అయితే ఇంత పెండింగ్ బిల్లులు ఎందుకు బకాయిలుగా ఉన్నాయో బీఆర్ఎస్ నాయకులే చెప్పాలని సవాల్ చేశారు.2023డిసెంబర్లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని.. సర్పంచ్ పదవీ కాలం 2024 ఫిబ్రవరితో ముగిసిందన్నారు. మరి ఇంత బకాయిలు ఎవరి హయాంలో పెట్టినవో హరీష్ చెప్పాలని ప్రశ్నించారు. వారి హయాంలోనే సర్పంచ్లు, ఉప సర్పంచ్లు ఆత్మహత్యలు చేసుకున్నారని శ్రీధరాబాబు మండిపడ్డారు. బీఆర్ఎస్ చేసిన తప్పులను ఒక్కొక్కటిగా సరి చేసుకొని వస్తున్నామని... త్వరలోనే పెండింగ్ బకాయిలు చెల్లిస్తామని హామీ ఇచ్చారు.

### బీసీ సంక్షేమ లడాయి

శాసనసభలో సర్పంచ్లకు ఇవ్వాల్సిన పెండింగ్ బకాయిలు దుమారం రేపితే... శాసనమండలిలో బీసీ సంక్షేమం హాట్ టాపిక్ అయింది. బీసీ సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేయడం లేదని ఎమ్మెల్సీ కవిత మండిపడ్డారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత బీఆర్ఎస్ 275 బిసి పాఠశాలలు, 31 డిగ్రీ బిసి కళాశాలలు ఏర్పాటు చేసిందన్నారు. అగ్రికల్చర్ బిసి కళాశాల ఏర్పాటు చేసిందని గుర్తు చేశారు. 14 వేల కోట్లు ఫీజు రీయింబర్స్మెంట్ చేసిందని తెలిపారు. అధికారంలోకి వచ్చి ఏడాది అవుతున్నా కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్కటంటే ఒక్క బిసి గురుకులాలు ఏర్పాటు చేయలేదని వాపోయారు. బీసీ పాఠశాలలు ఏర్పాటు చేయకపోగా... విదేశీ విద్యకు సంబంధించి ఎలాంటి ప్రోత్సహకాలు లేవన్నారు కవిత. ఎందుకు ఆలస్యం అవుతుందని ప్రశ్నించారు. గురుకులాల్లో మెనూ మార్చామని ప్రకటనలు చేస్తున్నప్పటికీ ఇంకా అది స్కూల్స్లో ప్రారంభం కాలేదన్నారు. నెలకు రెండుమూడు సార్లు ఢిల్లీకి వెళ్లిన రేవంత్ రెడ్డి నవోదయా విద్యాలయాలను ఎన్ని సాధించారనో చెప్పాలన్నారు. వెనుకబడిన జిల్లాలకు నిధులు ఏమైనా సాధించారా అని ప్రశ్నించారు.

బీసీ సంక్షేమంపై చర్చకు సిద్ధమన్న పొన్నం ప్రభాకర్ కవిత విమర్శలపై స్పందించిన మంత్రి పొన్నం ప్రభాకర్ బీసీలపై పదేళ్లలో చేసిన ఖర్చుపై సిద్ధమా అని సవాల్ చేశారు. పదేళ్లలో బీసీలకు కేసీఆర్ ప్రభుత్వం కేవలం 8వేల కోట్లు మాత్రమే కేటాయించిందన్నారు. అందులో రెండు వేల కోట్లు మాత్రమే విడుదల చేసిందని వివరించారు. అందులో కూడా కేవలం 800 కోట్లే ఖర్చు చేశారని సభ ముందు ఉంచారు. తాము బీసీ డిక్లరేషన్కు కట్టుబడి ఉన్నామని కచ్చితంగా 42 కుల భవనాలను నిర్మించి తీరుతామన్నారు. అందు కోసమే. కుల గణన చేస్తున్నట్టు తెలిపారు. వాటికి అనుగుణంగానే రిజర్వేషన్లు ఇతర ప్రయోజనాలు కల్పిస్తామన్నారు మంత్రి పొన్నం ప్రభాకర్.

## తెలంగాణలో 12 మంది అడిషనల్ డీసీపీలకు పదోన్నతి

హైదరాబాద్ : తెలంగాణలో 12 మంది అడిషనల్ డీసీపీలకు పదోన్నతి తెలంగాణలో 12 మంది అడిషనల్ డీసీపీలకు పదోన్నతి లభించింది. ఈ మేరకు హోంశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ రవి గుప్తా సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు.

## కొండచిలువ పట్టివేత



చెన్నూర్ మండలం శివలింగాపూర్ గ్రామంలో ఫారెస్ట్ అధికారులు సోమవారం కొండచిలువను పట్టుకున్నారు. ఆ గ్రామంలోని సత్యనారాయణ రెడ్డి గోశాలలో కొండచిలువ దూరి అక్కడ ఉన్న రెండు, మూడు కోళ్లను మింగింది. దీంతో గోశాల నిర్వాహకుల సమాచారం మేరకు అక్కడే డ్యూటీలో ఉన్న డిప్యూటీ రేంజ్ అధికారి ప్రభాకర్, బేస్ క్యాంప్ వాచర్ దాసరి అశోక్ కొండచిలువను చాకచక్యంగా ఒక సంచిలో బంధించారు. అనంతరం అడవిలో విడిచిపెట్టారు.

## సీఎం కప్ పోటీలు ప్రారంభించిన కలెక్టర్

జిల్లా కేంద్రం లోని ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో జిల్లా లెవెల్ CM కప్ 2024 క్రీడలను జ్యోతి ప్రజ్వలన గావించి ప్రారంభించిన జిల్లా పాలనాధికారి

విజేతలుగా నిలవాలని కోరారు. ఈ రోజు నుండి ఆరు రోజుల పాటు తేది:16.12.2024 నుండి తేది:21.12.2024 వరకు వివిధ రకాల క్రీడా పోటీలు



రాజర్షి షా.

రిపబ్లిక్ హిందుస్థాన్ , ఆదిలాబాద్ : సోమవారం స్థానిక ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో జిల్లా పాలనాధికారి జిల్లా లెవెల్

జరుగుతాయని, జిల్లా స్థాయిలో కబడ్డీ, ఖోఖో, అథ్లెటిక్స్, బాడ్మింటన్ బాస్కెట్ బాల్, ఫుట్ బాల్, చెస్, బాక్సింగ్, స్విమ్మింగ్ లతో పాటు మరికొన్ని రకాల



సిఎం కప్ 2024 ను జ్యోతి ప్రజ్వలన గావించి మాట్లాడుతూ గ్రామ, మండల స్థాయిలో సిఎం కప్ 2024 క్రీడలను విజయవంతంగా పూర్తి చేసుకొని జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొనేందుకు వచ్చిన విద్యార్థులను అభినందించారు. జిల్లా స్థాయి పోటీలలో గెలుపొంది రాష్ట్ర స్థాయిలో డిసెంబర్ 27 నుండి వచ్చే జనవరి 2 వ తేదీ వరకు నిర్వహించే క్రీడలలో పాల్గొని, రాష్ట్ర స్థాయి పోటీలలో

క్రీడలు ఉంటాయని, ఈ సందర్భంగా జిల్లా పాలనాధికారి టాస్ వేసి క్రీడలను ప్రారంభించి బెస్ట్ ఆఫ్ లక్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో dyso వెంకటేశ్వర్లు, స్పోర్ట్స్ అధారిటీ ఆఫీసర్ పార్థసారథి, ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు గోవర్ధన్ రెడ్డి, బండారు దేవన్న, తదితరులు పాల్గొన్నారు.

## పథకాలపై తప్పుడు ప్రచారాలు చేస్తే ఎంతటి వారైనా బుద్ధి చెబుతాం



**—— కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ జిల్లా చైర్మన్ బాణావత్ గోవింద్ నాయక్**

సోమవారం 16-

తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో కొనసాగుతున్న ప్రభుత్వ ప్రజా పాలనలో అమలవుతున్న సంక్షేమ పథకాలపై ప్రతిపక్షాలు చేస్తున్న దుష్ప్రచారని ఎప్పటికప్పుడు ఎండ కట్టాలని కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ జిల్లా చైర్మన్ బాణావత్ గోవింద్ నాయక్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు చేసిన రుణమాఫీ వరి రైతులకు అందిస్తున్న 500 రూపాయల బోనస్ పేదల ఇండ్లకి 200 యూనిట్ల ఉచిత కరెంటు మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం 500 కే గ్యాస్ సిలిండర్ వంటివి విస్తృతంగా ప్రచారాలు చేయాలని సూచించారు తప్పుడు ప్రచారాలు చేస్తే ఊరుకునేది లేదని ఎంతటి వారైనా తగిన చర్యలు తప్పవని గోవింద్ నాయక్ హెచ్చరించారు

## అసెంబ్లీలో సర్పంచుల పెండింగ్ బిల్లులపై వాడి వేడి చర్చ?

మొదటి పేజి తరువాయి భాగం

కోట్లు సర్పంచలక్‌కు ఇవ్వాల్సి ఉందన్నారు.

గ్రామ పంచాయతీలను బలోపేతం చేస్తామని చెప్పిన మాటలు ఏమయ్యాయని ప్రశ్నించారు. గత 9 నెలలుగా గ్రామ పంచాయతీ ఉద్యోగులకు, సర్పంచ్ లకు జీతాలు లేవని చెప్పారు. బిల్లులు, జీతాలను ఎప్పటి లోగా క్లియర్ చేస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని దుయ్యబట్టారు. తెలంగాణ పల్లెలను కేసీఆర్ దేశానికే ఆదర్శంగా నిలిపారని హరీశ్ రావు కొనియాడారు. గ్రామాలను కేసీఆర్ ఎంతో అభివృద్ధి చేశారని చెప్పా రు. కాంగ్రెస్ హయాంలో పల్లె ప్రగతి, పట్టణ ప్రగతికి ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మీరు పెండింగ్లో పెట్టిన అప్పులే మేము కడుతున్నాం దీనిపై మంత్రి సీతక్క ఘాటుగా సమాధానం చెబుతూ, 2014 నుంచి మీరు పెట్టిన బకాయిలే అంటూ ఎత్తిపొడిచారు. మీరు ఆర్థిక మంత్రిగా ఉండి కూడా సర్పంచ్ బిల్లులపై ఎందుకు సంతకం పెట్టలేదని నిలదీశారు. బిఆర్ఎస్ పార్టీ అంటే బకాయిల రాష్ట్ర సమితి అంటూ వ్యాఖ్యానించారు.. మీరు పెట్టిన బకాయిలే క్రమ పద్ధతిలో చెల్లింపులు చేస్తున్నామని మంత్రి చెప్పారు. ఖాళీ ఖజనా, బకాయిలు మా చేతిలో పెట్టి వెంటనే చెల్లించమంటే ఎలా అంటూ హరీశ్ కు కౌంటర్ ఇచ్చారు. పల్లె ప్రగతి నిధులు విడుదల చేయకపోవడం వల్లే ఈ దుస్థితి వచ్చిందని సీతక్క వివరించారు.. అయితే సీతక్క సమాధానం పట్ల సంతృప్తి చెందని బిఆర్ఎస్ సభ్యుల సభ నుంచి వాకౌట్ చేశారు.

## గ్రూప్ 2 రెండవ రోజు పరీక్ష కేంద్రాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ

- పలు పరీక్షా కేంద్రాల లోపల పరిసర ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలన.
- పరీక్షా కేంద్రాల వద్ద 163 బిఎన్ఎస్ఎస్ (144 సెక్షన్) కొనసాగింపు.
- జిల్లా వ్యాప్తంగా 29 సెంటర్ల నందు కొనసాగుతున్న గ్రూప్ 2 పరీక్షలు.
- జవాబు పత్రాల తరలింపు వరకు పోలీసు బందోబస్తు కొనసాగింపు.



**రిపబ్లిక్ హిందుస్థాన్ , ఆదిలాబాద్ :** రెండవ రోజు 10,428 అభ్యర్థులకు గాను 5774 అభ్యర్థులు హాజరై,4654 అభ్యర్థులు



పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తున్న జిల్లా ఎస్పీ గౌస్ ఆలం

గైర్హాజరయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా విజయవంతంగా కొనసాగుతున్న గ్రూప్-2 రెండవ రోజు పరీక్షలు ప్రశాంత వాతావరణంలో ఆదిలాబాద్ జిల్లా లోని 29 కేంద్రాల నందు కొనసాగుతున్నట్లు

జిల్లా ఎస్పీ గౌష్ ఆలం ఐపీఎస్ తెలిపారు. రెండవ రోజు పట్టణంలోని పలు పరీక్ష కేంద్రాలను జిల్లా ఎస్పీ స్వయంగా పరిశీలించి సిబ్బందికి పని సూచనలు చేశారు. పరీక్షా కేంద్రాల లోపల మరియు పరిసర ప్రాంతాల నందు క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్షా కేంద్రాల వద్ద 163 బిఎన్ఎస్ఎస్ (144 సెక్షన్) అమల్లో ఉందని తెలిపారు. ఎలాంటి సభలు ర్యాలీలు సమావేశాలకు అనుమతులు లేవని పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలను పర్యవేక్షిస్తూ నిరంతరం పెట్రోలింగ్ గస్తీ నిర్వహిస్తుండాలని సూచించారు. కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

Printed , Published , Edited and Owned by Rathod Raju , Printed at Jai Bhavani Printing Press (Individual EDITOR And owner of printing press ) , H.No. 2-42 , Village : Jamidi Mdl . Ichoda Dist . Adilabad . , State : Telangana , Pin code - 504 307 ( T.S. ) , RNI Reg.: TELTEL/2021/83468 EDITOR : RATHOD RAJU , Contact Numbers : 9908940762 , 8985614333 . Email : rhdaily.in@gmail.com .web : www.republichindustan.com

Follow
రిపబ్లిక్ హిందుస్థాన్ తెలుగు దినపత్రిక
మంగళవారం | హైదరాబాద్
17.12.2024
www.republichindustan.in


మొదటి పేజి తరువాయి భాగం

## ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్' అందరినీ ఏకం చేస్తుంది: జిష్ణు దేవ్ వర్మ



భారతదేశం భిన్నత్వంతో కూడిన విశిష్టమైన నాగరికత, ఇది జాతీయ చైతన్యాన్ని పెంచుతుంది. ఈ వైవిధ్యం వివిధ నృత్యరీతులు, సంగీతం, కళ, పండుగలతో వెల్లివిరుస్తోంది. అంతర్లీనంగా ఉన్న ఏక్య భావన సమష్టిగా అభివృద్ధి సాధించేందుకు శక్తినిస్తుంది.

సరైన ఆలోచన, సరైన పనులు, సరైన చర్యలు చేయాలని సూచిస్తున్న ధర్మభావనను భారతదేశం అవలంబిస్తోందని శ్రీ దేవ్ వర్మ అన్నారు. ప్రతి సంస్కృతి ఇదే భావనను ప్రతిబింబిస్తోందని తెలిపారు. ప్రతి రాష్ట్రాన్ని అనుసంధానించడం సవాలే అయినప్పటికీ ఈ ఆధునిక పండగలు.. కూడా ఏక్య భావనతో ఉన్నాయని అన్నారు. ఉదాహరణకు తెలంగాణలో జరిగే బతుకమ్మలాంటి పండుగ హర్యానాలోనూ జరుపుకుంటూ ఉండొచ్చు. పండుగ చేసుకునే విధానం వేరైనప్పటికీ భావం ఒకటే అయి ఉండొచ్చని అభిప్రాయపడ్డారు.

రాష్ట్రాలను జత చేయాలనే కార్యక్రమం ప్రత్యేకంగా ఉందని, ముఖ్యంగా ఇది చిన్నారులకు, పెద్దలకు ప్రయోజనం కలిగిస్తుందని ఆయన అన్నారు. వాతావరణం, సంస్కృతి, ఆహారంలో వైవిధ్యం ఉన్నప్పటికీ హర్యానా, తెలంగాణ లాంటి రాష్ట్రాల మధ్య సారూప్యతలను లోతుగా అన్వేషించేలా ఈ ప్రదర్శన ప్రోత్సహిస్తుందని, పురావస్తు ప్రదేశాలు, సాంస్కృతిక పద్ధతులు ఈ సంబంధాన్ని వెల్లడిస్తాయని వివరించారు.



దేశంలో ఏ రెండు రాష్ట్రాలు ఒకేలా లేనప్పటికీ, భారత్ మూలవిలువలైన సరైన ఆలోచన, సరైన పని, సరైన మార్గం- వైవిధ్యమైన సంస్కృతులు, పాటలు, పండగల్లో స్థిరంగా కనిపిస్తూనే ఉంటాయి. రుగ్వేదంలోని "ఏకం సత్ విప్ర బహుధా వదంతి" అంటే "సత్యం ఒక్కటే: కాని దాన్ని పండితులు భిన్నమైన పద్ధతుల్లో చెబుతారు" అనే సూక్తిని ఈ ప్రదర్శన కళ్లకు కట్టినట్టు వివరిస్తుందని తెలిపారు.

నేషనల్ మ్యూజియం, న్యూఢిల్లీ అదనపు డైరెక్టర్ జనరల్, సాలార్ జంగ్ మ్యూజియం డైరెక్టర్ శ్రీ ఆశిష్ గోయల్, తన ప్రారంభోపన్యాసంలో మాట్లాడుతూ, హర్యానా సంస్కృతిని తెలంగాణ ప్రజలకు చేరువ చేయడమే ఈ ఎగ్జిబిషన్ లక్ష్యమని అన్నారు. దేశంలో పెద్ద సంఖ్యలో సందర్శకులను సాలార్ జంగ్ మ్యూజియం ఆకర్షిస్తుందని, ఏటా పది లక్షల మంది సందర్శిస్తారని వెల్లడించారు. మ్యూజియం సందర్శకులకు మెరుగైన, సౌకర్యవంతమైన, ఆకర్షణీయమైన అనుభవాన్నిచ్చేందుకు ఏర్పాటు చేసిన మూడు సెల్ఫ్ టికెటింగ్ కియోస్కులను గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఈ రోజు ప్రారంభించారు.

సాలార్ జంగ్ మ్యూజియం డైరెక్టర్, ఐఐఎస్ అధికారి శ్రీ ఆశిష్ గోయల్.. పత్రికా సమాచార కార్యాలయం, సెంట్రల్ బ్యూరో కమ్యూనికేషన్ విభాగాల అదనపు డైరెక్టర్ జనరల్ శ్రీమతి శృతి పాటిల్, మ్యూజియంను సందర్శిస్తున్న గవర్నర్ వెంట ఉన్నారు. 'ఏక్ భారత్, శ్రేష్ఠ్ భారత్' కార్యక్రమంలో భాగంగా జత కూర్చిన తెలంగాణా – హర్యానాలకు సంబంధించిన చిత్రకళ, సాంస్కృతిక రూపాలు, వంటలు తదితర అంశాలను ప్రదర్శిస్తున్నారు. దేశంలోని వివిధ రాష్ట్రాలూ, కేంద్రపాలిత ప్రాంతాల ప్రజల మధ్య అనుసంధానం, పరస్పర అవగాహన పెంపు లక్ష్యంగా 'ఏక్ భారత్, శ్రేష్ఠ్ భారత్' కార్యక్రమాన్ని ప్రారంభించారు.

భాషా, సంస్కృతులు, మతపరమైన గుర్తింపులనే విభిన్నమైన దారాలతో అల్లిన అందమైన తివాసి వంటి భారతదేశ సంస్కృతి, సంకీర్ణమైన జాతీయతా భావానికి ప్రతీకగా నిలుస్తోంది. ఉమ్మడి సంస్కృతీ సంప్రదాయాల ఆవిర్భావం.. అహింస, న్యాయమనే పునాదులపై నిర్మించిన స్వాతంత్ర్య పోరాటం వంటి కారణాలు, భిన్నత్వంలో ఏక్య సాధనకు తోడ్పడ్డాయి. ఇటువంటి ఉన్నతమైన సంస్కృతిని భవిష్యత్తు తరాల కోసం పరిరక్షించవలసిన అవసరం ఎంతైనా ఉంది.

జట్టుగా చేసిన రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల మధ్య అనుసంధానం, పరస్పర అవగాహన పెంచాలని 'ఏక్ భారత్, శ్రేష్ఠ్ భారత్' కార్యక్రమం భావిస్తోంది. భాష, సాహిత్యం, వంటలు, పండుగలు, సాంస్కృతిక కార్యక్రమాలు, పర్యాటకం తదితర అంశాల్లో క్రమ పద్ధతిలో చేపట్టే పరస్పర అవగాహనా కార్యక్రమాల ద్వారా ఒక ప్రాంతం వారు మరో ప్రాంతం గురించి చక్కని అవగాహన పొందగలిగే అవకాశం కలుగుతుంది. కార్యక్రమంలో భాగంగా తెలంగాణా రాష్ట్రాన్ని హర్యానా రాష్ట్రంతో అనుసంధానించారు.




భారత ప్రభుత్వ సమాచార ప్రసార మంత్రిత్వశాఖ విభాగమైన కేంద్రీయ కమ్యూనికేషన్స్ బ్యూరో (సీబీసీ), మూడు రోజుల ఏక్ భారత్ శ్రేష్ఠ్ భారత్ కార్యక్రమాన్ని హైదరాబాద్ నగరంలోని సాలార్జంగ్ మ్యూజియంలో ఏర్పాటు చేసింది. ఇందులో తెలంగాణా-హర్యానా రాష్ట్రాలకు చెందిన విభిన్న ఛాయాచిత్రాలను ప్రదర్శిస్తారు. జోడీ రాష్ట్రాల కళారూపాలు, ఆహారం, పండుగలు, స్మారక చిహ్నాలు, ప్రసిద్ధ పర్యాటక స్థలాలు సహా పలు అంశాలతో కూడిన 50 ప్యానళ్ళను ప్రదర్శిస్తున్నారు.. వీటి ద్వారా ఆయా అంశాల్లో ఇరు రాష్ట్రాల




మధ్య గల సారూప్యత, భిన్నత్వం తేటతెల్లమవుతుంది.

కార్యక్రమంలో భాగంగా చిత్రకళ, కవిత్వం, రంగస్థలం వంటి విభిన్న అంశాలపై నిపుణుల ప్రసంగాలను ఏర్పాటు చేశారు. డిసెంబర్ 17 జరిగే కార్యక్రమంలో పద్మశ్రీ పురస్కార గ్రహీత శ్రీ మహమ్మద్ అలీ బేగ్, సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత శ్రీ గోరటి వెంకన్న వంటి ప్రముఖులు విద్యార్థులనుద్దేశించి ప్రసంగిస్తారు. డిసెంబర్ 16,17,18 తేదీల్లో ఈ కార్యక్రమాలను ప్రజలు సందర్శించవచ్చు.

## నేటి రాశి ఫలాలు మంగళవారం 17-12-2024

| | |
|---|---|
| మేష రాశి (Aries):  | (అశ్విని, భరణి, కృత్తిక 1వ పాదం)మీరు ఎలాంటి సమస్యలతో బాధపడినా త్వరలో పరిష్కారం కనుగొంటారు. ఈ రోజు మీ ఆత్మవిశ్వాసం పుష్కలంగా ఉంటుంది. |
| వృషభ రాశి (Taurus):  | (కృత్తిక 2,3,4 పాదాలు, రోహిణి, మృగశిర 1,2 పాదాలు)కుటుంబ సభ్యులతో సంతోషంగా గడుపుతారు. ఆర్థిక వ్యవహారాలు చక్కగా ఉంటాయి. |
| మిథున రాశి (Gemini):  | (మృగశిర 3,4 పాదాలు, ఆర్ద్ర, పునర్వసు 1,2,3 పాదాలు)పని ఒత్తిడి తగ్గించి, కుటుంబం కోసం సమయం కేటాయించండి. ఆరోగ్యంపై దృష్టి అవసరం. |
| కర్కాటక రాశి (Cancer):  | పునర్వసు 4వ పాదం, పుష్యమి, ఆశ్లేష) వ్యాపారాలలో లాభాలు కనిపిస్తాయి. పనిలో నూతన అవకాశాలు వస్తాయి. |
| సింహ రాశి (Leo):  | (మఖ, పుబ్బ, ఉత్తర 1వ పాదం)సృజనాత్మక ఆలోచనలతో ముందుకు వెళ్ళండి. ప్రేమ విషయాలలో మంచి అనుభవాలు ఉంటాయి. |
| కన్య రాశి (Virgo):  | (ఉత్తర 2,3,4 పాదాలు, హస్త, చిత్త 1,2 పాదాలు) కొత్త పనులను ప్రారంభించవచ్చు. స్నేహితుల నుండి సహాయం లభిస్తుంది. |
| తుల రాశి (Libra):  | (చిత్త 3,4 పాదాలు, స్వాతి, విశాఖ 1,2,3 పాదాలు) ఎటువంటి నిర్ణయమైనా ఆలోచించి తీసుకోవాలి. ఉద్యోగంలో ప్రమోషన్ వచ్చే అవకాశం ఉంది. |
| వృశ్చిక రాశి (Scorpio):  | (విశాఖ 4వ పాదం, అనూరాధ, జ్యేష్ఠ)మీరు మీ కృషి ద్వారా మంచి పేరు తెచ్చుకుంటారు. ఆరోగ్యపరంగా జాగ్రత్త అవసరం. |
| ధనుస్సు రాశి(Sagittarius):  | (మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1వ పాదం)ఈ రోజు మీరు శుభవార్తలు వింటారు. మీకు నూతన ఆదాయం లభించవచ్చు. |
| మకర రాశి (Capricorn):  | (ఉత్తరాషాఢ 2,3,4 పాదాలు, శ్రవణం, ధనిష్ఠ 1,2 పాదాలు)మీ పనితీరు అధికారి, సీనియర్స్‌ను ఆకట్టుకుంటుంది. కుటుంబంలో శాంతి నెలకొంటుంది |
| కుంభ రాశి (Aquarius):  | (ధనిష్ఠ 3,4 పాదాలు, శతభిషం, పూర్వాభాద్ర 1,2,3 పాదాలు)ఆర్థిక ప్రగతి ఉంటుంది. మీ లక్ష్యాలకు అనుగుణంగా ముందుకు సాగండి. |
| మీన రాశి (Pisces):  | పూర్వాభాద్ర 4వ పాదం, ఉత్తరాభాద్ర, రేవతి) కుటుంబ విషయాల్లో కొన్ని సమస్యలు ఎదుర్కోవచ్చు. భవిష్యత్తుకు మేలైన ప్రణాళికలు వేసుకోవాలి. |

నోట్ : ఇవి సాధారణ సూచనలు మాత్రమే. వాస్తవ ఫలితాలు మీ వ్యక్తిగత పరిస్థితులపై ఆధారపడి ఉంటాయి. మీరు మరింత సమాచారం కోసం ఆసక్తి చూపించవచ్చు.

Printed , Published , Edited and Owned by Rathod Raju , Printed at Jal Bhavani Printing Press (Individual EDITOR And owner of printing press ) , H.No. 2-42 , Village : Jamidi Mdi . Ichoda Dist . Adilabad . , State : Telangana , Pin code - 504 307 ( T.S. ) , RNI Reg.: TELTEL/2021/83468 EDITOR : RATHOD RAJU , Contact Numbers : 9908940762 , 8985614333 . Email : rhdaily.in@gmail.com .web : www.republichindustan.com